తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ · శుక్రవారం 22-03-2024 · పేజీల్-12

# హెచ్ఎండిఎలో అక్రమాలు!!

## ప్రభుత్వానికి భారీగా నష్టం

**హెచ్ఎండిఏలో తవ్విన కొద్దీ అక్రమార్కులు బయటపడుతున్నారు. కృష్ణకుమార్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మేరకు కృష్ణకుమార్, శివబాలకృష్ణ అక్రమాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. కృష్ణకుమార్ ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది.**

హైదరాబాద్,మార్చి21: హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఎ÷-లానింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న కృష్ణ కుమార్ బడా బిల్డర్లతో కుమ్మక్కై టీడీఆర్ ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు నష్టం చేశారనే అభియోగాలు ఉన్నాయి. బిల్డర్లకు లబ్ది చేకూర్చే విధంగా÷ల్స్ క్లియర్ చేసినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. కృష్ణకుమార్ చేసిన పని వల్ల ప్రభుత్వానికి రూ.3800 కోట్లు నష్టం జరిగిందని ఏసీబీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఆయనతో పాటు మరో ఇద్దరు హెచ్ఎండీఏ ప్లానింగ్ అధికారుల పాత్ర పై ఏసీబీ ఆరా తీస్తోంది. బడా బిల్డర్ల ప్రాజెక్టుల ప్లానింగ్ లో టీడీఆర్ విలువ తగ్గించి ప్రభుత్వానికి తక్కువ ఫీజులు కట్టించేలా చేసి గవర్నమెంట్ కు నష్టం కలిగించేలా చేశారు కృష్ణకుమార్. శివ బాలకృష్ణపై ఏసీబీ కేసు నమోదు కాగానే కృష్ణకుమార్ అమెరికాకు వెళ్లిపోయారు. ఆయనను అమెరికా నుంచి హైదరాబాద్ కు రప్పించడానికి ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

కాగా.. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి కృష్ణకుమార్ ను సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్ నంబర్లు, వాటి యజమానులు ఎవరు అన్న విషయాలను పరిశీలించకుండానే టీడీఆర్ కింద పరిహారాన్ని ఇవ్వాలని సిఫారసు చేశారు. దీంతో ఆయనను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.




# ఊహాజనితమే..

## ఏక్‌నాథ్ షిండేగా ప్రచారం చేయడం దుర్మార్గం

## సిఎం కావాలనే దురద్దేశ్యం లేదన్న పొంగులేటి

## ధరణిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల

## మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు

**హైదరాబాద్,మార్చి21:** పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఏకనాథ్ షిండేగా అవుతారని కొంత మంది సోషల్ మీడియా ఇంటర్వ్యూల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధులతో మాట్లాడినప్పుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత నేనే సీఎం అనడం ఊహాజనితమని మండిపడ్డారు. పళ్ళు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని.. తన దగ్గర పండ్లు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రోజు ఉంటే నంబర్ 2 ఎలా అవుతానని ప్రశ్నించారు. హైకమాండ్ కూడా నేను సీఎం



కావాలంటే కొన్ని ఈక్వేషన్స్ చూస్తుంది కదా..! అని ప్రశ్నించారు. నేను సీఎం కావాలని అనుకోవట్లేదు..ఆలోచన లేదుని.. తాను ఎవ్వరికీ టచ్ లోకి వెళ్ళలేదు..అదంతా ప్రచారం అన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మీద మేము కక్ష పూరితంగా కేసులు పెడుతున్నామంటున్నారు. అవన్ని గత ప్రభుత్వంలో వారు అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులు అన్ని కనబడుతున్నవి కదా అని ప్రశ్నించారు. జలాశయాల్లో నీరు లేకపోవడం,

మిగతా 2లో..

## ఓట్లడిగే బిజెపి నేతలను నిలదీయండి

**15 లక్షలు ఖాతాల్లో ఎందుకు పడలేదో అడగండి**

**రెండుకోట్ల ఉద్యోగాలపై నిలదీయాల్సిందే**

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచన**

జగిత్యాల,మార్చి21: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని అన్నారు. అయితే తమ తప్పులు కప్పి పుచ్చుకునేందుకు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తలచుకుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో నేతలు ఎవరూ ఉండరని అన్నారు. ఓట్లడగానికి వచ్చిన బిజెపి నేతలను ఉద్యోగాల గురించి నిలదీయాలన్నారు.

మిగతా 2లో..

# ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలన్నదే లక్ష్యం

## అదే లక్ష్యంతో పనిచేస్తున్నాం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి21:** హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్‌పేట్ డివిజన్ లో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో లోక్‌సభ ఎన్నికలకు నగారా మోగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలు దేశం కోసం జరిగే ఎన్నికలు.. నరేంద్రమోడీకి ఎంత మెజారిటీ వస్తదో నిర్దేశించే ఎన్నికలు..

మిగతా 2లో..

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**ఎకరాకు పదివేల పరిహారం చెల్లిస్తాం**

**గతంలో సాయంచేయని బిఆర్ఎస్ దుష్ప్రచారం**

**పార్లమెంట్ ఎన్నికల తరవాత బిఆర్ఎస్ గల్లంతు**

**మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**

నిజామాబాద్,మార్చి21: పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు లో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తెలంగాణలో పలు జిల్లాల్లో రైతులకు పంట నష్టం జరిగింది. అయితే ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్న సమయంలో



మిగతా 2లో..

## ఓట్లడిగే బిజెపి నేతలను నిలదీయండి

మొదటిపేజీ తరువాయి..

అలాగే రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో అడగాలన్నారు. అలాగే కాతాల్లో 15 లక్షల సంగతి ఏమైందో చెప్పాలని అన్నారు. 15 లక్షలు ఖాతాల్లో పడితే బిజెపికి, పడనివారు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి రమ్మని తాము ఎవరిని అడగటం లేదని.. స్వచ్ఛందంగా నేతలే తమ పార్టీలో చేరుతామని వస్తున్నారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమంది నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి చర్యలకు పాల్పడదని.. అధికారం ఎక్కడ కోల్పోతామని కేసీఆర్ భయపడి ఇష్టారీతిగా ఫోన్లను ట్యాప్ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ మీద తాము కక్ష పూరితంగా కేసులు పెట్టలేదన్నారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోయిన ఫొటోలు, వీడియోలను చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్‌లోనని.. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు గుర్తించి సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు. కానీ కేసీఆర్ చేయాల్సిన పనులు చేయకుండా బాధ్యత విస్మరించి తమపై రాళ్లేయడం తగదన్నారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికీ తెలిసిందేనని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కసీటు గెలిస్తే గొప్పని చెప్పారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని... అన్నారు. తాము చెప్పిందే చేస్తున్నామని.. గత పాలకుల అవినీతి మీద పోరాడుతున్నామన్నారు. కేసీఆర్ వల్ల దెబ్బతిన్న వ్యవస్థను ప్రభుత్వం దారిలో పెడుతున్నదని చెప్పారు. 5 ఎకరాలకు రైతుబంధు ఇస్తామని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పామని.. చెప్పినట్లే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని అన్నారు. రాళ్లు రప్పలు, కొండలు గుట్టలకు రైతుబంధు రాదన్నారు.

## ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలన్నదే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం దేశంలో భారతీయ జనతా పార్టీకి 302 స్థానాలు ఉన్నాయి.. వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు అని ఆయన చెప్పారు. ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం.. దేశంలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీని దేశ ప్రజలు నరేంద్రమోడీకి కట్టబెట్టబోతున్నారు.. దేశంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం.. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం నరేంద్రమోడీ నాయకత్వంలో నీతివంతమైన ప్రభుత్వం మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.దేశ గౌరవాన్ని పెంచాలంటే.. పేద ప్రజలకు సంక్షేమం అందాలంటే.. దేశంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలంటే మోడీనే మళ్లీ రావాలని 140 కోట్ల మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారు అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ దేశాల ముందు దేశ గౌరవాన్ని పెంచిన వ్యక్తి నరేంద్రమోడీనే.. నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా దేశం కోసం ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి 17కు 17 సీట్లు గెలిపించి.. దేశంలో మూడవసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో భాగస్వామ్యులు చేయాలని కోరుతున్నాను అని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి తెలిపారు.

## ఊహాజనితమే..

మొదటిపేజీ తరువాయి..

పంటలు ఎండిపోవడం వంటీ ఫోటోలు. వీడియోలు పెట్టి కొన్ని మీడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వెసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్ లో రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత వారిపై ఉంది కాని చేయాల్సిన పనులు చేయకుండా భాద్యత విస్మరించి మాపై రాళ్ళేయడం తగదని మండిపడ్డారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికి తెలిసిందేనని పొంగులేటి గుర్తు చేసారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒకటి రెండు ఎంపీ సీట్లు గెలిస్తే గొప్ప అనుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ. మాకు ఎంఐఎం మద్దతు తెలపుతుంది. ఇతర పార్టీల నుండి మా పార్టీలోకి రమ్మని మేం ఎవరిని అడగటం లేదు. వారికై వారు స్వచ్ఛందంగా వస్తున్నారని గుర్తు చేశారు. మేం ఇంకా గేట్లు ఎత్తలేదని ఎత్తితే వరద ఆగదని చేరికలపై వ్యాఖ్యానించారు. మేం చెప్పిందే చేస్తున్నం. గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే. డిస్టర్బ్ అయిన వ్యవస్థను దారిలో పెడుతున్నామన్నారు. 5ఎకరాలకు రైతు బంధు అని చెప్పినట్టే ఇస్తున్నామన్నారు. జీతాల చెళ్ళింపుల్లో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమే. ఆ దిశగా పరిష్కారం కోసం పనిచేస్తున్నా మన్నారు. రాష్టానికి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు వెనుకాడ బోమమని.. 14స్థానాలు గ్యారెంటీ గెలుస్తామన్నారు. రెండు సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్న అధికారులను మొత్తం షిఫ్ట్ చేస్తాం... రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని.. ధరణి లో మంచి అంశాలు ఉంటే ఉంచి.. భూమాత పోర్టల్ ను తీసుకొస్తామని ప్రకటించారు. ధరణిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణికి సంబంధించి తన వద్ద మరింత సమాచారం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని.. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి ఫోన్లను ట్యాపింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. ధరణి



ద్వారా జరిగిన అక్రమాలన్నిం టినీ ఆధారాలతో సహా బయటపెట్టి, శ్వేతపత్రం విడుదల చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత సర్కారు ధరణిని రహస్య డాక్యుమెంట్‌గా చూసిందని, తమ ప్రభుత్వం ఏదీ దాచి పెట్టదని స్పష్టం చేశారు. ధరణిలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విషయాలను తొలగించి.. మంచి వాటిని కొనసాగిస్తామన్నారు. గురువారం మీడియా ప్రతినిధులతో మంత్రి ఇష్టాగోష్టిగా మాట్లాడారు.రిజిస్ట్రేషన్ల శాఖను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ సమస్య నుంచి బయటపడ్డామని, మంచి నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసే ప్రసక్తే లేదన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్‌తో చర్చించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా తెలంగాణలో 14 స్థానాలు గెలుస్తుందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్‌కు ఒకటో, రెండో వస్తే గొప్ప అని వ్యాఖ్యానించారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నదాతలకు శుభవార్త చెప్పారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కు డాంటే అన్నట్లు బీఆర్ఎస్ నాయకుల తీరు ఉంది. ప్రభుత్వం ఏర్పాటైన వారం గడువక ముందే ఇది అమలు చేయలేదు అని అధికార కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుంది. ఒక్క సీట్ నెగ్గడం గగనమే. త్వరలో బీఆర్ఎస్ పార్టీ మూతపడుతుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతన్నలు నష్టపోయారు. నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జూపల్లి వివరించారు. రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు. పంట నష్టంపై సర్వే చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతన్నల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని' మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అకాల వర్షాలు, వరదలు వచ్చినా, కరువు వచ్చి పంటలు దెబ్బతిన్న గత పదేళ్లలో పంట నష్టం కింద సాయం చేయలేదని.. కనీసం పంట నష్టంపై నివేదికలు కూడా తెప్పించలేదన్నారు జూపల్లి కృష్ణారావు. రైతు భరోసా పథకం ద్వారా 3.5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే రూ. 4,295 కోట్లు జమ చేశామన్నారు. 69.86 లక్షల రైతులకు గాను 58.66 లక్షల మంది రైతులకు రైతు భరోసా చెల్లించారు. మిగిలిన రైతులకు వారం రోజుల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు చెప్పారు. రైతుల సమస్యలు తీరుస్తూనే, మూడు నెలల స్వల్ప కాలంలోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఒకటో తారీకునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాం. 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం అన్నారు. ధనిక రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చి 8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే నాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అధిక వడ్డీ భారమైన ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.



## ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించి కెసిఅర్ కు కానుకగా అందిద్దాం

### బిఆర్ఎస్ ఝరాసంగం మండల ముఖ్య నాయకుల సమావేశం

### సమావేశనికి ముఖ్యఅతిథి గా హాజరైనా అభ్యర్థి గాలి అనిల్ కుమార్

**జహీరాబాద్, మార్చ్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగ%శీ% మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో గల సంగమేశ్వర టెంపుల్ పరిధిలోని వాసవి కల్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిలుగా బిఆర్ఎస్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, జహీరాబాద్ బిఅర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ లు హాజరైనారు. వారికి మండల నాయకులు కార్యకర్తలు గజమాలతో గణంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడుతు ఎంపీ అభ్యర్థి ని పరిచయం చేసి, ప్రజలకు కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోయిందని గత శాసనసభ ఎన్నికల్లో ఎట్లైయితే నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా రాత్రి అనకా పగలు అనక కష్టపడి పనిచేసి విజయం సాధించామో అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించి కెసిఅర్ కు కానుకగా అందిదం అని పిలుపునిచ్చారు.

**సంగమేశ్వరుని కృపతో గెలుస్తాం**

గాలి అనిల్ కుమార్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతు, సంగమేశ్వరుని కృపతో కచ్చితంగా గెలుపు సాధిస్త మని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వై నరోత్తమ్, పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు జగదీష్, సంగమేశ్వర్, ఆఫీజ్, జి నర్సిములు, నర్సింహా గౌడ్,పార్టీ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం




**నవాబుపేట్ మార్చి 21 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నారెగుడా గ్రామ పంచాయతీకి చెందిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారడం జరిగిందన్నారు.గ్రామానికి సుమారుగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున యువత అక్కడికి వెళ్లడానికి ఇష్టపడడం లేదన్నారు. ఈ క్రీడా ప్రాంగణంలో వసతులు ఉన్నా లేకున్నా గ్రామానికి సమీపంలో ఉండాలని తెలిపారు. ఒకవేళ ఈ క్రీడా ప్రాంగణానికి వెళ్లిన సేద తీర్చుకోవడానికి కనీస వసతులు కూడా లేవని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ క్రీడా ప్రాంగణంలో కనీస వసతులు ఏర్పాటు చేసి యు-వత అటువైపు వెళ్లడానికి ఇష్టపడే విధముగా వారిలో అవేర్నెస్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

# పురోగతి లేని దొంగతనం కేసు

- పట్టించుకోని పోలీసులు
- పనిచేయని నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు)
- ఆవేదనలో రైతు తూము రాములు





**కొడంగల్ మార్చ్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రం లోని లహోటి కాలనీలో ఈనెల (3) మూడున అర్ధరాత్రి రెండు ఇళ్లల్లో దొంగతనం జరిగిన విషయం విధితమే. మరుసాటి రోజు నాలుగవ తేదీన బాధితులుపోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చామని దాదాపు 15 20 రోజులు కావస్తోందని బాధితుల్లో ఒకరు తూము రాములు మాట్లాడుతూ కాయకష్టం చేసుకునే తాము తమ ఇంటి ముందర కట్టివేసిన లేగ దూడలు రెండు లేగ దూడలను దొంగలు ఎత్తుకెళ్లారని సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరంలోనే ఇలా దొంగతనం జరగడం శోచనీయమని బాధితుడు తూము రాములు ఆవేదనతో తెలిపారు ఇప్పటికి రెండు సార్లు పోలీస్ స్టేషన్ కు వెళ్లి విచారించానని తనకు తెలిసిన దేమంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కోడంగల్ లో నిఘా కెమెరాలు పనిచేస్తలేవని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు దొంగలపై నిఘా ఉంచి దొంగలను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే విషయమై ఎస్సై భరత్ రెడ్డిని ప్రజా జ్యోతి విలేకరి సంప్రదించగ నిఘా నేత్రాలు సీసీ కెమెరాలు పనిచేస్తా లేవంట కదా సార్ అని ప్రశ్నించగా అవును వాస్తవమే సీసీ కెమెరాలు రిపేర్ చేస్తున్నామని లేకపోతే వాటి స్థానంలో కొత్తగా ఏర్పాటు చేస్తామని దొంగలను అతి త్వరలోనే పట్టుకుంటామని ఇకముందు ఎలాంటి దుర్ఘటనలు జరగాకుండా గస్తీ పెంచుతామని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా

# కలిసిన నవాంధ్ర సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ మార్చి 21 ప్రజా జ్యోతి** హైదరాబాద్ నగరంలో గురువారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నవాంధ్ర సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి గారికి అభినందనలు తెలిపారు.



# ఘనంగా ఎం రోహిత్ మహారాజ్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ మార్చి 21( ప్రజా జ్యోతి )** బషీరాబాద్ మండల కేంద్రంలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు కుమారుడు ఎం రోహిత్ మహారాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మరియు రోహిత్ మహారాజ్ కి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చరవాణిలో (ఫోన్) ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో కేక్ కట్ చేసి పెద్ద గజమాలతో ఘనంగా సన్మానించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంపీటీసీ రేఖ పవన్ ఠాకూర్, ధన్సింగ్ దామర్ చెడ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోట్‌పల్లి ప్రాజెక్ట్‌ను వీడని గ్రహణం

- 1:57.టిఏంసిల సామర్థ్యం గల ప్రాజెక్ట్‌కు పరిస్థితి
- గత ప్రభుత్వంలో నిధులు మంజూరు
- సాధారణ ఎన్నికలు రావడంతో నిధులకు బ్రేకులు
- ప్రాజెక్ట్ పేరు ఎత్తని కాంగ్రెస్ సర్కార్
- పూర్తిగా దెబ్బతిన్న ప్రాజెక్ట్ ఎడమ కుడి కాలువలు
- 15 వేల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న కేవలం 5500.ఎకరాలకు మాత్రమే సాగునీరు
- భోట్టింగ్ పై ఉన్న శ్రద్ధ ప్రాజెక్ట్ పై లేకపాయే
- స్పీకర్,సిఎం,ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ప్రాజెక్ట్ పరిస్థితి





**ధారూర్ మార్చి 21 (ప్రజా జ్యోతి)** అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉంది అనే విధంగా తయారయింది కోట్ పల్లి ప్రాజెక్ట్ పరిస్థితి.ఆయకట్టు క్రింద ఉన్న రైతుల పరిస్థితి ప్రాజెక్ట్ లో సమృద్ధిగా నీళు ఉన్న పంటలకు వాడుకోలేని పరిస్థితి నెలకొంది.కొన్నేళుగా వర్షాలు సమృద్ధిగా పడడంతో నీరు నిల్వ ఉంది.కాలువలు తూములు శిథిల వ్యవస్థకు చేరడంతో పంటలకు నీళు సక్రమంగా అందడం లేదు. ప్రాజెక్ట్ లో ఉన్న నీరు పంటలకు వదిలితే సగం నీరు అడవిలో సగం నీరు వాడుకలలో వృధాగా పోతున్నాయి. ప్రభుత్వం మారిన మరమ్మతులకు నోచుకోవడం లేదు.50 ఏళ్ల క్రితం నిర్మించిన కోట్ పల్లి ప్రాజెక్ట్ కాలువలు పూర్తిగా దెబ్బ తినడం తూములు కొట్టుకపోవడం బ్రిడ్జిలు కూలిపోవడం రైతుల పాలిట శాపంగా మారిందనే చెప్పవచ్చు.కెసిఆర్ ప్రభుత్వం చివరి బడ్జెట్ లో కొట్ పల్లి ప్రాజెక్ట్ ఆధునికరణకు నిధులు కేటాయించడంతో అప్పుడు అధికారులు అంచనాలు పూర్తిచేసి ప్రభుత్వానికి అందించారు అయితే అంతలోనే ఎన్నికలు రావడంతో నిధుల మంజూరుకు బ్రేక్ పడింది అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో కోట్ పల్లి ప్రాజెక్ట్ ఆధునికరణకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కాలువ మరమ్మతులకు సంబంధిత అధికారులు నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించినట్లు సమాచారం ఇంతలోనే ఎన్నికల కోడ్ పడడంతో నిధుల మంజూరు

**- ప్రస్తుతం 5500 ఎకరాల కే సాగునీరు,**

11000 ఎకరాలకు నీరు అందించే సామర్థ్యం ఉన్న ప్రస్తుతం 5500 ఎకరాలకి సాగునీరు అందుతుంది కాలువలు పూర్తి గా పాడై నీరు అందించే పరిస్థితి లేదు గత రెండు మూడు సంవత్సరాల క్రితం పడ్డ భారీ వర్షాలకు కాలువలు కొట్టుకుపోయాయి. తక్కువ విస్తీర్ణంలో సాగునీరు అందిస్తుంది.కోట్ పల్లి ప్రాజెక్టు ద్వారా వికారాబాద్ తాండూర్ నియోజకవర్గంలోని 18 గ్రామాలకు సాగునీరు అందించవలసి ఉండగా మరమ్మతులకు నోచుకోలేని కారణంగా 5500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఎడమ కాలువ ద్వారా రుద్రారం,గట్టేపల్లి,కుడి కాలువ ద్వారా నాగసముందర్,మన్సాన్ పల్లి,జనగాం, మంబాపూర్,మారేపల్లి తండా, పెద్దముల్ గ్రామాలకు సాగునీరు అందుతుంది.1:57 టీఎంసీల సామర్థ్యం గల ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్న కాలువలు తూములు దెబ్బతినడంతో రైతులకు తిరిగి నష్టం జరుగుతుంది.గత ప్రభుత్వ హయంలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.ప్రాజెక్టు ఆధునికీకరణ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వి ప్రకాష్ తో పాటు అధికారుల బృందాన్ని పంపి ఏమి పనులు చేపట్టాలని సమగ్ర నివేదికను అందజేయాలని అప్పటి ప్రభుత్వం సూచించింది. అంతేకాకుండా ప్రాజెక్టు మ-రమ్మతుల కోసం కేసీఆర్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది దీంతో అధికారులు 110 కోట్ల నిధులతో కోట్ పల్లి ప్రాజెక్ట్ ఆధునికరణతో పాటు ఆనకట్ట బలోపేతం కుడి ఎడమ బేబీ కెనాల్స్ కాలువల నిర్మాణం పాత బ్రిడ్జిల స్థానంలో కొత్తవి నిర్మించడం తదితర మరమతులకు అంచనాలు తయారు చేశారు.

**- మరమతులతో పూర్తిస్థాయిలో సాగునీరు,**

కోట్ పల్లి ప్రాజెక్ట్ ద్వారా 8100 ఎకరాలు ఎడమ కాలువ బేబీ కాలువ ద్వారా 1100 ఎకరాలకు నీరందించే సామ-ర్థ్యం గల కాలువలు తోములు దెబ్బ తినడంతో పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోతున్నారు ప్రస్తుతం అది సాధ్యం కావడం లేదు పూర్తిస్థాయిలో ఆధునికీకరణ చేసి 15 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది కానీ ప్రాజెక్టును పట్టించుకోలేదు.

**- రైతులు దేశానికి వెన్నుముక,**

రైతులను మోసం చేయడానికి రైతులు దేశానికి వెన్నుముక అని గొప్పలు చెప్తున్నా ప్రజా ప్రతినిధులు సామెతలు ఎన్నో చెప్పి సామెతలు చెప్పడం వరకే పరిమితం చేశారు తప్ప ఆచరణకు నోచుకోలేదు.

**- 1964 లో కోట్ పల్లి ప్రాజెక్ట్ శంకుస్థాపన,**

1964 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మర్రి చెన్నారెడ్డి,ధారూర్ పెద్దముల్ మండలాల మధ్యలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం మూడు సంవత్సరాలలోనే పూర్తి చేసి సాగునీరు అందించారు. కోట్ పల్లి ప్రాజెక్ట్ 24 అడుగుల లోతు 1784 ఎకరాలలో విస్తీర్ణంలో ఉంది.రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో ప్రాజెక్టును నిర్మించి సాగునీరు అందించారు.కానీ ప్రస్తుతం కోటిపల్లి ప్రాజెక్టు దయానీయ-మైన పరిస్థితికి చేరడంతో 5500 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తుంది.పాలకులు పట్టించుకోని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి ప్రాజెక్టులో పూడిక తీస్తే పూర్తిస్థాయిలో సాగునీరు అందించవచ్చని ప్రజలు అంటున్నారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన చర్యలు చేపట్టక పోవచ్చు కానీ అనంతరం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి ప్రాజెక్ట్ కు మరమ్మతులు చేసి పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణములో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**(ప్రజా జ్యోతి మార్చు 21/తలకొండపల్లి)** శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణములో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం రావిచెడు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు గుర్క జయపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లిబీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్ ఎంపీటీసీ గోపాల్,మాజీ ఎంపీటీసీ లు వసంత,రంగయ్య, జోగు వీరయ్య,గంప శ్రీను పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, బాలకృష్ణ,లింగం ,శ్రీశైలం యాదవ్, కస్నానాయక్ భాస్కరరావు, రమేష్, రాజేందర్ యాదవ్, లింగం, రవి, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు

### అనసూయ కుటుంబానికి

## ప్రభుత్వం ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

– బుద్దుల జంగయ్య డిమాండ్



**నందిగామ, మార్చి 21(ప్రజాజ్యోతి)** చౌదర్ గూడా మండల పరిధిలో వీరన్నపేట్ గ్రామంలో మధ్యాహ్న భోజనం కార్మికురాలు అనసూయ రాత్రి గుండెపోటుతో హఠాత్ మరణం చెందిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు 13 సంవత్సరాలుగా అనసూయ ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తుంది చాలీచాలని గౌరవ వేతనంతో కాలం వెళ్లబుచ్చుతున్న అనసూయ మరణం మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ కు తీరని లోటని ఆయన అన్నారు ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నా వారి సమస్యలపై స్పందించి పిఎఫ్ ఈఎస్ఐ 21000 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు 1000 .2000 గౌరవ వేతనంతో ఇన్ని రోజులు జీతాలు పెరుగుతాయేమో అని ఆశతో పనిచేసి ఆశ అడిగాశని మిగిలింది ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను అర్థం చేసుకొని పిఎఫ్ ఈఎస్ఐ తో పాటు 21 వేల వేతనం ఇవ్వాలని పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ పత్రిక ప్రకటన విడుదల చేసిన వారిలో ఏఐటియుసి గౌరవ మండల అధ్యక్షులు జి వెంకటేష్ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బాలరాజ్.మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ ఏఐటియుసి మండల కన్వీనర్ చోటే మియా నాయకులు రమేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం

– కుర్మిద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ రెడ్డి
– గ్రామీణులకు దోహదపడుతున్న ఉచిత వైద్య శిబిరాలు
– యువ జ్యోతి యూత్ ఉపాధ్యక్షులు పంది శ్రీను
– కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



**యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో పేద ప్రజల సాధారణ జబ్బుల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలను ఎంచుకొని వైద్య సేవలు అందించే లక్ష్యంగా కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కుర్మిద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ రెడ్డి అన్నారు. గురువారం కుర్మిద్దలో యువజ్యోతి యూత్ ఉపాధ్యక్షులు పంది శ్రీను ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్య బృందం దాదాపు 150 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణులంతా సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులు తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం పంది శ్రీను మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేని వారు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. ఆ తదనంతరం వైద్య బృందం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ ఆసుపత్రి తక్కువ ఫీజులతో సేవలందిస్తోందని భవిష్యత్తులో ఆసుపత్రి వైద్య సేవల్ని ప్రజలకు మరింత విస్తృతం చేసే లక్ష్యంగా వైద్య శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన పంది శ్రీనుకు గ్రామస్తుల అభినందనలు వెల్లువెత్తాయి. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తాం

– షాద్‌నగర్ ఎమ్మెల్యే 'వీర్లపల్లి శంకర్"
– మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, భీమిడి అశోక్ రెడ్డిలు కాంగ్రెస్‌లో చేరిక
– 500 మందితో పార్టీలో చేరిన శ్రీరంగాపురం నేతలు





**నందిగామ, మార్చి 21(ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రవచనం సృష్టిస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గు మండలం శ్రీరంగాపురం గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నేతలు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, భీమిడి అశోక్ రెడ్డి, చిన్న ఎల్కిచర్ల మాజీ సర్పంచ్ సయ్యద్ ఆరిఫ్ అహ్మద్ నేత్రుత్వంలో దాదాపు 500 మందికి పైగా ప్రత్యేక వాహనాల్లో ఎమ్మెల్యే స్వగృహానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా ప్రకటించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే శంకర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, పిసిసి సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరుల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సయ్యద్ సాదిక్ భీమిడి అశోక్ రెడ్డి తదితరులకు ప్రత్యేకంగా కండువాలు వేసి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మామిడి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని వారు అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో షాద్ నగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామన్నారు. పాలమూరు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**సొంత ఇంటికి వచ్చినట్టుంది**

కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ సీనియర్ నేత భీమిడి అశోక్ రెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేయడంతో తాము సొంత ఇంటికి వచ్చినట్టు ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తిరిగి నాయకులు సొంతగూటికి చేరుకోవడం ఎంతో ఆనందాన్ని నింపుతుందని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ర రెడ్డి గెలుపు కోసం కొందుర్గు మండలంలో పెద్ద ఎత్తున కృషి చేస్తామని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని దేశ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని సయ్యద్ సాదిక్, అశోక్ రెడ్డిలు అన్నారు. తమను నమ్మి తమ వెంట వచ్చిన వందలాదిమంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పెద్ద ఎత్తున చేరికలు జరిగేలా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సయ్యద్ సాదిక్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మండలానికి చెందిన ఒకరిద్దరి నాయకులు తమను ఎంతో అవమానాలకు, ఇబ్బందులకు గురిచేసారని ఇది తట్టుకోలేక పోయామని ఈ సందర్భంగా సాధిక్ ఆవేదన వెలిబుచ్చారు.

### థామ్సన్ నుండీ బిఎల్‌డిసి సాంకేతికతతో

## ఎయిర్ కూలర్‌లను విడుదల చేసిన థామ్సన్

– ఎయిర్ కూలర్‌ల కోసమే ప్రత్యేకంగా రూపొందించిన
కొత్త తయారీ ప్లాంట్‌లో రూ. 75 కోట్లు పెట్టుబడి పెట్టిన ఎస్‌పిపిఎల్




**శేరిలింగంపల్లి, మార్చ్ 21(ప్రజాజ్యోతి):** య ు ా రో వి య ు న్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ థామ్సన్ ఈ వేసవిలో కొత్త శ్రేణి ఎయిర్ కూలర్‌లను అ ం ద ు బా ట ు లో కి తెచ్చింది. 'మేక్ ఇన్ ఇండియా' నినాదానికి కట్టుబడి, బ్రాండ్ పెద్ద శ్రేణి మోడళ్లను అందించడం ద్వారా 2024ని బిగ్ బ్యాంగ్‌తో ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. భారతదేశంలో థామ్సన్ యొక్క ప్రత్యేక బ్రాండ్ లైసెన్సీ అయిన ఎస్ పి పి ఎల్ నోయిడాలోని కొత్త తయారీ యూనిట్ కోసం రూ. 75 కోట్లు పెట్టుబడి పెట్టింది. థామ్సన్ ప్రస్తుతం ఆన్‌లైన్ స్పేస్‌లో ఎయిర్ కూలర్‌లలో 10% మార్కెట్ వాటాను కలిగి ఉ ంది. కొత్త కూల్ ప్రో %ం% హెవీ డ్యూటీ సిరీస్ ఎయిర్ కూలర్‌లు 23 మార్చి, 2024 నుండి ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంటాయి. భారతదేశంలోని థామ్సన్ యొక్క ప్రత్యేక బ్రాండ్ లైసెన్సీ, ఎస్ పి పి ఎల్ , సీఈఓ అవ్నీత్ సింగ్ మార్వా మాట్లాడుతూ, భారతీయ వినియోగదారులకు మా సరికొత్త ఉ త్పత్తులను పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. భారతదేశంలోనే రూపొందించబడిన అత్యాధునిక సాంకేతికతను అందించడానికి మేము ప్రయత్నిస్తున్నాము.

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

– ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

– యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దావల్ కరుణాకర్ రెడ్డి



**చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ కు అడ్డా అని త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దావల్ గారి కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఇప్పటికే చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి టిఆర్ఎస్ బిజెపి నాయకులు పార్టీలో జాయిన్ అవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేసుకున్నామని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించు కుందామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తలు కష్టపడి సమిష్టి కృషితో పని చేశామో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అంతే ఐకమత్యంతో పని చేయాలని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీపై పాలనపై విష పచారం చేస్తున్నాయని ప్రతి కార్యకర్త వాటిని తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో 15 స్థానాలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని దీనికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు.

# యువ నాయకుడు నవీన్ చారికి జన్మదిన శుభాకాంక్షలు

– నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్న

పూలమాల శాలువతో సన్మానించిన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



**కొత్తూరు మార్చి 21 (ప్రజా జ్యోతి** కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎర్రవెల్లి నవీన్ చారికి ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల శాలువాతో సత్కరించి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..నియోజకవర్గంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న వ్యక్తిగా తమ్ముడు నవీన్ చారి అని అన్నారు. ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకొని ఒక మంచి నాయకుడిగా మండలంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్,మాజీ ఉప సర్పంచ్ దశరత్ నాయక్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, జయేందర్ రెడ్డి,రాములు గౌడ్,రాజు గౌడ్,శ్రీను,రాజు యాదవ్,రామకృష్ణ,నరేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

– టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సల్వాల నర్సింహా

– టీఎస్ యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి



**యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):** టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద ఘనంగా నిర్వహించారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జగన్నాథ్ ఇతరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహా మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలతో పాటు ఉపాధ్యాయ సమస్యల్ని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఉద్యోగులకు శాపంగా మారిన సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఐఎఫ్ఎంఎస్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించడంతోపాటు 3 డిఎ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి అంజయ్య, గౌరవాధ్యక్షులు జంగయ్య, జిల్లా కౌన్సిర్ పి మల్లేష్, జిల్లా విఓటిటి కన్వీనర్ మండల వెంకటేష్, శ్రీనునాయక్, జోసెఫ్, ఎంఆర్సి సిబ్బంది మల్లేష్, రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో అనంతమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకురు ప్రభాకర్ రెడ్డి



**(ప్రజా జ్యోతి మార్చ్21/ తలకొండపల్లి)** పది రోజుల కిందట తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ నివాసి మధు అనంతమ్మ మరణించడం జరిగింది. గురువారం రాంపూర్ గ్రామంలో దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి రాంపూర్ మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య తలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మధు ప్రవీణ్ రెడ్డి తదితరులు ఈకార్యక్రమంలో వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీసీ చైర్మన్‌గా నియమితులైన జైపాల్‌కు సన్మానం



**యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్పొరేషన్ (ఎంబీసీ) చైర్మన్ గా నియమితులైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్ ను తన నివాసంలో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఇతర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ వడ్డెర జాతిని గుర్తించి జైపాల్ కు రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పదవి ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. వెనుకబడిన కులాల అభ్యున్నతికి పాటుపడాలని ప్రధానంగా వడ్డెర జాతి అభ్యున్నతికి దోహదపడాలని కోరారు. జైపాల్ మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల, వడ్డెర జాతి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. వడ్డెరులంతా ఐక్యంగా ఉండాలని తమ సమస్యలు సాధించుకునే క్రమంలో ఇందుకు తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. జైపాల్ ను కలిసిన వారిలో వడ్డెర సంఘం నాయకులు మంజాల నాగేష్, వరికుప్పల యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఊప ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చెయాలి: జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ మార్చి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఈ నెల 28 న జరుగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఊప ఎన్నిక ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసన మండలి ఊప ఎన్నిక ఏర్పాట్ల పై నియోజక వర్గ పరిధి లోని మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వన పర్తి, నారాయణ పేట, గద్వాల, వికారాబాద్, రంగా రెడ్డి జిల్లా ల ఏ.అర్.ఓ.లు, ఊప ఎన్నిక నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులతో వెబెల్స్ సమావేశం నిర్వహించి ఊప ఎన్నిక నిర్వహణ పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.అర్.ఓ.లు, నోడల్ అధికారులు సమన్వయం తో పని చేసి భారత ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఊప ఎన్నిక నిర్వహణకు పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు,మైక్రో ఆబ్జర్వర్,పి. ఓ., ఏ.పి. ఓ ఇతర పోలింగ్ సిబ్బంది నియామకం చేసి ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు.మాస్టర్ ట్రైనర్ ల ద్వారా పి. ఓ., ఏ.పి. ఓ,ఇతర పోలింగ్ సిబ్బందికి మొదటి,రెండవ ఈ నెల 23,26 తేదీ ల్లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.ఊప ఎన్నిక బ్యాలెట్ పేపర్ లో ప్రాధాన్యత ప్రకారం అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికలకు భిన్నంగా నిర్వహించడం జరుగుతుందని, ఓటింగ్ విధానం పై శిక్షణలో వివరించాలని అన్నారు. ఊప ఎన్నిక కు 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ మహబూబ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 27 న పోలింగ్ మెటీ రియల్ పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి ఎస్కార్ట్ తో పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాల కు సెక్టార్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారి జాగ్రత్తగా చేరవేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియో గ్రఫీ నిర్వహించడం జరుగుతుందని,అదే విధంగా సూక్ష్మ పరిశీలకులు ను నియమించ నున్నట్లు తెలిపారు.పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ లు, సమకూర్చు కొని సిద్దంగా ఉంచు కోవాలని సూచించారు.వాహనాలు అవసరం అంచనా వేసి రవాణా నోడల్ అధికారి సిద్దం చేసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్ లలో, డి.అర్.సి సెంటర్, కలెక్టర్ కార్యాలయం లలో పోలీస్ శాఖ తగిన బందో బస్తు సెక్యూరిటీ ప్లాన్ రూపొందించు కోవాలని అదనపు ఎస్.పి.కి సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీ గా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు (ఎం.సి.సి) రిపోర్ట్ లు ప్రతి రోజూ పంపించాలని అధికారులకు సూచించారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఏ.అర్. ఓ లు స్వయం గా పోలింగ్ కేంద్రాలను సందర్శించి కనీస వసతులు పరిశీలించాలని అన్నారు.పోలింగ్ కేంద్రం వద్ద త్రాగు నీరు,వేచి ఉండ టానికి, నీడ కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓటర్ లకు జడ్.పి.సి. ఈ. ఓ,మున్సిపల్ కమిషనర్ లు ఐ.డి.కార్డులు జారీ చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికలు విధులు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఎం.ఎల్.సి. నియోజక వర్గ పరిధి లోని జిల్లాల ఏ.అర్. ఓ.లు పాల్గొన్నారు.

# గాంధీ సంస్థల కార్యక్రమాలు అభినందనీయం

**– ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ**



**హైదరాబాద్, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ నీటి దినోత్సవం 2024 సంవత్సరానికి హైదరాబాదులోని ఆరవ డివిజన్ ఎస్సార్ నగర్ కు సంబంధించిన కాపీని ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డికి జలమండలి కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా జాల సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు గాంధీ సంస్థలు ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో నీటి అవగాహనపై ఇంకుడు గుంతల పునరుద్ధరణపై మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తూ ఈ సంవత్సరం కూడా అవగాహన సదస్సులను క్రమశిక్షణతో నిబద్ధతతో చేయాలని కోరారు. చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను డాక్టర్ టి.సురేందర్, గాంధీ సంస్థల ఎన్జీవోలక కన్వీనర్ పర్యవేక్షణలో ఈ ఐదు రోజుల కార్యక్రమానికి ప్రణాళిక తయారుచేసి ప్రజలకు నీటి యొక్క ఆవశ్యకతను, పొదుపు మార్గాన్ని, వర్షపు నీటి యొక్క ఒడిసిపట్టే విధానాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

### బావోజి జాతర ఉత్సవాలకు

# పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి21:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని తిమ్మారెడ్డి పల్లె లో వెలసిన శ్రీ గురు లోకమసందు ప్రభు( బావోజి) జాతర ఉత్సవాలకు పటిష్ఠ మైన ఏర్పాట్లుచేయాలని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు.వచ్చే నెల ఏప్రిల్ 22 నుంచి 25 వరకు జరిగే బావోజి జాతర సందర్భంగా గురువారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులతో జాతర ఉత్సవాల ఏర్పాట్ల గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు.బావోజీ జాతరలో శాంతిభద్రతలే ప్రధాన అంశంగా అయన చర్చించారు.శాఖల వారీగా ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, నారాయణపేట ఆర్డిఓ మధుసూదన్,జెడ్పీ సీఈవో శైలజ, జిల్లా పంచాయతీ అధికారి అనిత, పంచాయతీరాజ్, ఎక్సైజ్, దేవాదాయ శాఖ, పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక, ఇరిగేషన్, ఆర్టీసి, ఆర్ అండ్ బి,ఆఈ డబ్ల్యూఎస్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు కొత్త పల్లి తహాసిల్దార్, మద్దూరు ఎస్. ఐ, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ ఉద్యమంలో అప్పారి పాత్ర కీలకం

**– జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్**




**అలంపూర్ (ప్రజా జ్యోతి) మార్చి 21:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ ఉద్యమంలో అమరజీవి అప్పారి వెంకటస్వామి కృషి ఎంతో విలువైనదని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి.రమేష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణ కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తాం అని వారికి జోహార్లు అర్పించారు. త్యాగాల పునాదులపైనే ఏ ఉద్యమమైన నిర్మించబడుతుందని,18 సంవత్సరాల తన సర్వీసును త్యాగం చేసి జీవితమంతా ఉద్యమానికి అంకితం చేశారని గుర్తు చేశారు.సమయపాలనలో ,ఆర్థిక క్రమశిక్షణలో, మిలిటెంట్ పోరాటంలో వారు నేటి తరానికి ఆదర్శప్రాయులని అన్నారు. ఉపాధ్యాయులకు సెలవులు సాధించడంలోనూ, ఏఏఎస్ సాధించడంలోనూ ప్రతి ఫలితంలోనూ అప్పారి గారి కృషి కనిపిస్తున్నదన్నారు. 2002 డీఎస్సీ వారికి ఓపిఎస్ సాధించడంలోనూ వారి కృషి కనిపిస్తున్నదని,నేటి తరం ఉపాధ్యాయులకు పోరాటాల కృషి తెలియక పోవడం వల్ల నేడు జరుగుతున్న పోరాటాలలో సంఖ్య తక్కువగా కనిపిస్తున్నదన్నారు. గత నాయకుల పోరాటాల చరిత్రను నేటి తరానికి వివరించడం నాయకులుగా మన బాధ్యత ఎన్ ఈ పి 20–20 లాంటి చట్టాలు మన విద్యా రంగానికి ప్రమాదకరమని, మనం చేసే పోరాటాల శక్తి పెరగాలి అన్నారు. పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టం రద్దు కావాలి %చీజూ% 20–20 చట్టాన్ని రద్దు చేయించుకోవాలి, విద్యారంగానికి నిధులు పెంచుకోవాలి, డిఎ మంజూరులో జాప్యం ,పిఆర్సి మంజూరులో ఆలస్యం చేయడం వల్ల ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని అన్నారు.ఈ వేసవి సెలవులు ముగిసేలోపే ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు పూర్తి చేయాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.మద్దిలేటి, అలంపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు %జ%.రాముడు, జి బయన్న ,సీనియర్ నాయకులు వి నాగరాజు, సుజ్ఞానం, మాబు సాబ్, జి నాగరాజు , %జూ% వెంకటేశ్వర్లు, దేవదాసు,వీరేశప్ప, మధుసూదన్, కృష్ణ,సరోజ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

# శిథిల గదులు తొలగించి కొత్త గదులను నిర్మించాలి



**ఝరాసంగం, మార్చ్ 23( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ మండల కేంద్ర పరిధిలోని చిల్లేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బీటలు వారాయి ఐదవ తరగతి వరకు 70 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. మొత్తం నాలుగు గదులు ఉండగా రెండు శిథిలావస్థకు చేరుకోగా మరో రెండిట్లో బోధన సాగుతుంది బడి చుట్టూ ఇల్లు ఉన్నాయి. ఆటస్థలం అసలే లేదు. దీంతో విద్యార్థులకు క్రీడలకు దూరమవుతున్నారు. శిథిల గదులు తొలగించి కొత్తవి నిర్మించాలని పలువురి విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

# బీజేపీ భుత్ స్థాయి కార్యకర్తల సమావేశం



**జహీరాబాద్, మార్చ్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం స్థానిక న్యాల్ కల్ మండలం లోని గంగ్వర్ లో బీజేపీ మండలం కమిటీ శక్తికేంద్రం ఇంచార్జ్ మరియు భుత్ స్థాయి సమావేశం న్యాల్ కల్ మండలం అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలం ఇంచార్జ్ నౌబాద్ జగనాథ్ రావడం జరిగింది. ఈ సందర్బంగా నౌబాద్ జగనాథ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని భుత్ లు కమిటీలు పటిష్టంగా ఉండాలి ఈ పార్లమెంట్ ఎన్నికలో గెలుపు కోసం అందరు కృషి చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమం మండలం ప్రధాన కార్యదర్శులు మల్లేష్, ఉపాధ్యక్షులు ఉషల్ రామ్ ముదిరాజ్, సంతోష్ పాటిల్, నాగశెట్టి, డిలీప్ రావు, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వీరన్న, అరవింద్ చౌహన్, సంతోష్ రెడ్డి, నాగిరెడ్డి, పవన్ మహారాజ్, సచిన్, మున్నూరు ప్రభు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# ఆన్‌లైన్‌లో విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

**జహీరాబాద్, మార్చ్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహిరాబాద్ డివిజన్ పరిధిలోని సుమారు 1400 మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నారు.18 మార్చి 2024 నాటికి సుమారు 1060 కి పైగా విశ్రాంత ఉద్యోగులు వారి యొక్క జనన ధ్రువీకరణ పత్రాలు సమర్పించారు.( లైఫ్ సర్టిఫికెట్ ) మిగిలిన వారికి సంఘ పక్షాన సమాచారం అందించడం జరుగుతుంది, వారి ద్వారా వారి యొక్క జనన ధ్రువీకరణ పత్రాలు గత రెండు రోజులుగా సూమారు 80 నుండి 100 అన్ లైన్ లో సమర్పించడం జరిగింది. ఇంకను మిగిలిన విశ్రాంత ఉద్యోగులు ఏటిఓ శ్రీనివాసరెడ్డి, ఎస్టిఓ నర్సిమా చారీ, ప్రత్యేక శ్రద్ధ వహించి, మాట్లాడుతూ ఇంకను మిగిలిన సూమారు 180 మంది విశ్రాంత ఉద్యోగులు వేంటనే తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలి అని తెలిపారు,100% ఆన్లైన్లో దరఖాస్తు చేయుంచుటకు చెప్పడం జరుగుతుంది.గతంలో కొంత మంది జీవన్ ప్రమాణ ద్వారా జనన ధ్రువీకరణ పత్రాలు సమర్పించారు. కాని అందులో కొందరివి ఫోటోలు మ్యాచ్ కాక పోవడం వలన సూమారు 250 పైగా విశ్రాంత ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వారికి సంఘ పక్షాన సమాచారం అందించడం ద్వారా వారు % ౹ాజూజూ టఅశ్రీశీ% ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేయుంచుటకు చెప్పడం జరిగింది. దయచేసి లీస్టులో ఉన్నా వారు నేరుగా ఏ టి ఓ, ఎస్టిఓ జహీరాబాద్ తో సంప్రదించగలరు. లేదా సంఘ భాధ్యులకు సంప్రదించగలరు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం జనార్దన్, ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్ రావు, కోశాధికారి రమేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ బస్వరాజు, మరియు మండల కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి

**– అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి ):** పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ.నగేష్ ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల రూట్ నిర్ధారణ కొరకు గురువారం ఉదయం పెబ్బేరు,శ్రీరంగాపురం మండలాల పరిధిలోని దాదాపు అన్ని పోలింగ్ స్టేషన్లను రూట్ వారీగా తిరుగుతూ పరిశీలించారు.పెబ్బేరు మండల పరిధిలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 196,197,198,199, 200, 201,202, 203, 204, 205, 242, 243లను, శ్రీరంగాపురం మండల పరిధిలో 230, 231, 232, 237, 238, 239,240, 241, 211, 212 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు.ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు.డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉన్నాయా అని బి.ఎల్. ఓలను అడిగి తెలుసుకున్నారు.85 సంవత్సరాల వయస్సు దాటిన వారిని, దివ్యాంగుల పేర్లను జాబితాలో మార్కింగ్ చేయాలని ఆదేశించారు.పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు.పెబ్బేరు ఎమ్మార్వో బీ లక్ష్మి, ఆర్ ఐ రవీందర్, శ్రీ రంగాపురం ఎమ్మార్వో మురళి, ఆర్ ఐ రాధా కృష్ణ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గాన్ని తొక్కివేస్తుంది?

– డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలి

– ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జల్లాపురం శ్రీనివాసులు మాదిగ డిమాండ్





**మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 21.** నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో మాదిగ ఓటర్లు అత్యధికంగా ఉన్నారని. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ కు అవకాశం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జల్లాపురం శ్రీనివాసులు గురువారం డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంటు సీటును సంపత్ కుమార్ కు కేటాయిస్తే అఖండ విజయం సాధించడం జరుగుతుంది అని తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్ కుమార్ కు నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఇవ్వాలని లేదా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని శీను మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కాశపోగు శేఖర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో నాగర్ కర్నూల్ టికెట్ చిచ్చు చాలా పెద్దగా మారుతుందని ఇది మాదిగలకే అవమానకరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకే ఎంపీ టికెట్ ఇవ్వాలని ఇది మరోసారి ఆలోచించుకోవాలని తెలిపారు. నిజంగా ఆ రోజుల్లో మాదిగ బిడ్డ అయినా బాబు జగజీవన్ రావును ప్రధానమంత్రి చేయలేదని.. నేడు మాదిగ బిడ్డ అయినటువంటి సంపత్ కుమార్ కు నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ ఇవ్వలేదని గుర్తు చేస్తూ.. ఇప్పటికైనా మాదిగ జాతి మేల్కోవాల్సిన అవసరం ఉందని మాదిగ ప్రజాప్రతినిలకు మాదిగ ఉద్యోగస్తులకు మాదిగ ఓటర్లకు జల్లాపురం శ్రీను మాదిగ విజ్ఞప్తి చేశారు. మాదిగ ప్రజాప్రతినిధులను అవసరం ఉన్నప్పుడే పక్కన కూర్చోబెట్టుకొని వాళ్ళ అవసరాలను వాడుకొని కాంగ్రెస్ పార్టీ ఇలానే మాదిగలను మోసం చేసిందని మనం కూడా మాదిగలం కాబట్టి కాంగ్రెస్ పార్టీకి మోసం చేయడానికి వెనాకడమని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి ఎంపీ టికెట్ మాదిగ సంపత్ కుమార్ కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. వాస్తవాలను దాచిపెట్టి మాదిగలు అధికంగా ఉన్న నాగర్ కర్నూలు లో సంపత్ కుమార్ కి కాకుండా మరో సామాజిక వర్గానికి చెందిన మల్లు రవి కి ఇవ్వాలని చూస్తున్నారని ఇది చాలా ఆలోచించేస్తున్న అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

# లివర్ ప్రాబ్లంతో ఉన్న బాబుకు మానవసేవాయే మాధవసేవ గ్రూప్ సమస్త ద్వారా ఆర్థిక సహాయం అందజేసిన రిపోర్టర్ రామాంజనేయులు

**అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) మార్చి 21:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపల్ దిన్నె గ్రామానికి చెందిన దేవరాజు సువర్ణ ల, కుమారుడు మల్దకంటి కొడుకు కి. లివర్ ప్రాబ్లం ఉండడంతో దాతలు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు అనే కథనానికి స్పందించిన,మానవసేవయే మాధవసేవ గ్రూప్ మరియు ఇతర గ్రూపుల ద్వారా దాతల సహాయం ద్వారా వచ్చిన 26,000/- వేల రూపాయలను కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తండ్రి మల్దకంటి కు అందించిన బి.ఆర్.కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు,గత కొన్ని రోజులుగా 15 నెలల బాబుకు లివర్ ప్రాబ్లం దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు. అనే కథనం సోషల్ మీడియా ద్వారా మరియు పత్రికలలో రావడం జరిగింది. సోషల్ మీడియాలో పత్రికలలో వచ్చిన ఈ కథనానికి మానవసేవయే మాధవసేవ గ్రూప్ మరియు ఇతర గ్రూపుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందించిన మొత్తం నిధి 26,000 జమ కాగా. అట్టి 26,000 రూపాయల మొత్తాన్ని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 15 నెలల బాబు కింగ్ జాన్సన్ విక్టరీ తండ్రి అయిన మల్దకంటి కి బి ఆర్ కే,న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు ఇట్టి అమౌంటును అందజేయడం జరిగింది. బాబు ఆపరేషన్కు 15 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఇంకా ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకుంటే ఈ క్రింద ఫోన్ పే నెంబర్ 9000877030 కు దాతల ఆర్థిక సహాయం అందించి సహాయపడగలరని సోషల్ మీడియా గ్రూప్ ద్వారా కోరడం జరిగింది. ఇప్పటివరకు దాతల సహాయ సహకారంతో 26,000 రూపాయలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు బాబు కుటుంబ సభ్యులు. అదేవిధంగా ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు బి ఆర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "కవితా రచన శిక్షణ" కార్యక్రమం

– విద్యార్థులకు కవిత్వ రచనలో మెళకువలు – అక్షరాలు లక్షల విలువ చేసాయి

– కవిత్వ రూపమైన పాట మనసును రంజింపచేస్తుంది

– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయగిరి బిక్షపతి





**హుస్నాబాద్, మార్చి 21 (ప్రజా జ్యోతి):** ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కవితా రచన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయగిరి భిక్షపతి మాట్లాడుతూ ఆలోచనాత్మకమైన అక్షరాల అనుభూతులు లక్షల విలువ చేస్తాయని అన్నారు. జీవితంలో పనితో పాటు పాట కూడా ముఖ్యమని, కవిత్వ రూపమైన పాట మనసును రంజింపచేస్తుందని అన్నారు. తెలుగు సహాయాచార్యులు బూర్ల వేంకటేశ్వర్లు విద్యార్థులకు కవిత్వ రచనలో మెళకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవిత్వం హృదయాలను శుద్ధి చేస్తుందని అన్నారు. కవిత్వం రాసే వారికి పరిశీలనా దృష్టి ఉండాలన్నారు. అట్లాగే, తన పట్ల, ఎదుటి వారిపట్ల, సమాజం పట్ల అవగాహన ఉండాలన్నారు. తాము రాయాలనుకునే విషయాన్ని పోలికలతో, ఊహలతో, వాస్తవాలతో, సహృదయతను జోడించి రాయాలన్నారు. అనంతరం ఆంగ్ల అధ్యాపకురాలు రేణుక మాట్లాడుతూ ప్రపంచ కవితా దినోత్సవం ఎంతో మందికి కవిత్వం పట్ల అవగాహన కలిగిస్తుందని అన్నారు. అందరూ కవిత్వం విని, చదివి, రాసి ఆనందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, అధ్యాపకులు ఏలూరి కోమల, పద్మ, రాజ్యలక్ష్మి, జ్యోత్స్న, సుమలత, గ్లోరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల బిజెపి పార్టీ నూతన కమిటీ ఎన్నిక

– మండల కార్యకర్తల సమావేశం నిర్వహించిన బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్



**రాయపోల్ మార్చి 21 (ప్రజా జ్యోతి)** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేస్తారని దానిలో భాగంగానే పార్టీని బలోపేతం చేయడం కోసం నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యకర్తలను సంసిద్ధంగా చేస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావును ప్రకటించడం జరిగింది. కాబట్టి రఘునందన్ రావును గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ రాయపోల్ మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, గల్వ సంతోష్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొంగరి స్వామి,ఎస్సి మోర్చా అధ్యక్షులు టెంకంపేట నర్సింలు, మండల కార్యవర్గ సభ్యులు వీరాచారి,మహేష్,అశోక్, శ్యామ్ రావు, సత్యపాల్ రెడ్డి లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్,బీజేపీ మెదక్ పార్లమెంట్ ఎస్సి మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి, బీజేవైఎం సుకెందర్ రెడ్డి, సినియర్ నాయకులు వెంకట్ గౌడ్,భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ స్వామి, తిరుపతి రెడ్డి,సంతోష్ రెడ్డి, శ్రీను, గణేష్,కనకయ్య, ప్రవీణ్, బాల కృష్ణ, స్వామి, నాగరాజు,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా జిల్లా కమిటీ నియామకం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** బిజెపి మహిళా మోర్చా సిద్దిపేట జిల్లా కమిటీని నియమించినట్టు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేషన్ రెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శులుగా గిరి జ్యోతి రెడ్డి,కాటం భాగ్యలక్ష్మి ఉపాధ్యక్షులుగా ఎంగారి నవ్య,స్వరూప,మేక ఉమ,సకినాల రాణి కోశాధికారిగా మంజుల కార్యదర్శులుగా చైతన్య,ఆలేటి రేవతి,గోపరి సుమతి అధికార ప్రతినిధులుగా మాంకల లత,సత్యవతి నియామకం అయినట్టు అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** పరిశోధనలపై ఆసక్తి ఉన్న అధ్యాపక, విద్యారంగంలో ప్రముఖులకు, విద్యార్థులకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానమస్) లో వాణిజ్య శాస్త్ర, మానేజ్మెంట్డి విభాగం వారి ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ %ఒ% అవెన్యూస్ ఫర్ ఫండింగ్ "అనే అంశం పై రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల నేటి నుండి 22, 23 తేదీలలో కళాశాల ఆవరణంలో నిర్వహిస్తున్నమని కార్యశాల కన్వీనర్ డా. రాజు గుగులోత్, డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డా గోపాల సుదర్శనం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశోధనలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలి



**చిన్నకోడూర్ ,మార్చి 21( ప్రజా జ్యోతి):** ఇబ్రహీంనగర్ గ్రామంలో బాధిత రైతన్నలను ఆదుకోవాలని రైతు సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరవరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. వడగళ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి అన్నారు. గురువారం ఇబ్రహీంనగర్ గ్రామంలో పర్యటించారు. అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న వారి మొక్కజొన్న,మామిడి ,తోట ,టమాట,మిర్చి ,కాకరకాయ ,బీర ,మొక్కజొన్న,తోట ఇతర పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్, ప్రధాన కార్యదర్శి సంపత్, సలహాదారులు మహేందర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యంల పై చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** అడ్మిషన్స్ ఆఫర్ పేరిట విద్యార్థులను వారి తల్లితండ్రులను మోసం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేసారు జిల్లావ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్ తీసుకుంటూరని విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా విచ్చలవిడిగా అడ్మిషన్ తీసుకుంటూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు అన్నారు జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు డీఈవో ఎంఈఓ జిల్లాలో వారి కార్యాలయలాలో నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు జిల్లా వ్యాప్తంగా ముందస్తూ అడ్మిషన్స్ పేరిట ప్రభుత్వ పాఠాశాలలో చదువుతున్న విద్యార్థులని అడ్మిషన్స్ చేస్తున్నారని వీటిపైన చర్యలు తీసుకోవడం లేరని పట్టింపు లేకుండా ఉంటున్నారని వారు అన్నారు జిల్లాలో ఇప్పటికే పర్మిషన్స్ లేకుండా అనేక పాఠశాలలో నడుస్తున్నాయని ఇప్పుడు మళ్లీ ముందస్తు అడ్మిషన్స్ పేరుతో లక్షల ఫీజులు వసూలు చేస్తూ అకాడమిక్ ఇయర్ కాకముందుకే అడ్మిషన్స్ తీసుకొని ప్రజలను మోసం చేస్తున్నారని వారు అన్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాల నిర్వహిస్తామని కార్యాలయాలను ముట్టడిస్తామని వారి చరిత్ర ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ ఆముదాల రంజిత్ రెడ్డి నాయకులు వంశీ రాకేష్. పాల్గొన్నారు.

## దానంపల్లి చెరువు వద్ద ప్రత్యేక పూజలు

### – పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల ప్రజాజ్యోతి :** రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ కింద వేసిన పంటలను కాపాడేందుకు ఇటీవల అధికారులు నీటిని విడుదల చేశారు..ఇందులో భాగంగా చేర్యాల మండలం దానంపల్లి చెరువులోకి నీరు విడుదల చేశారు.ఈ సందర్బంగా గురువారం దానంపల్లి చెరువు వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ నియోజకవర్గం రైతులకు సాగునిటీ సమస్య లేకుండా చూడడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త పోలోజు చంద్రమౌళి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఉపాధి హామి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి



**జగదేవపూర్, మార్చి 21(ప్రజాజ్యోతి):** ఉపాధి పనిలో కూలీల సంఖ్య పెంచాలని డిఆర్డీఓ పీడీ జయదేవ్ చార్య పేర్కొన్నారు. గురువారం జగదేవపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను డిఆర్డీఓ జయదేవ్ పర్యవేక్షించారు. అనంతరం మండల కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు మండల అధికారులతో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు వందరోజుల ఉపాధి కల్పించాలని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని చెప్పారు. ఉపాధి పనుల వద్ద కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రతికూలికి వంద రోజులు కూలి కల్పించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఉపాధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం ఉంటే తగిన చర్యలు తప్పమని హెచ్చరించారు. త్వరలోనే కూలీలకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించడం జరుగుతుందని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టి తీసుకెళ్లినట్టు తెలిపారు. అలాగే నర్సరీలో మొక్కలను సంరక్షించాలని కోరారు. వానకాలం వరకు మొక్కలను నాటేందుకు సిద్దం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ శ్రీనివాస్ వర్మ, ఏపీఓ లక్ష్మి,, టెక్నికల్ అసిస్టెంట్లు కరుణాకర్ రెడ్డి, రాజు, తిరుపతిరెడ్డి, నరేష్, పిల్డ్ అసిస్టెంట్లు కూలీలు పాల్గొన్నారు.

## కుంట పూడ్చి సంతను ఏర్పాటు చేయండి

### – పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య



**జగదేవపూర్, మార్చి 21(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ఇళ్ళ మధ్య ఉన్న మురికి కుంటను పూడ్చి వేసి కూరగాయల సంతను ఏర్పాటు చేయాలని పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలో ఇళ్ళ మధ్య ఉన్న మురికి కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ బీసీ ఇండ్ల మధ్య ఉన్న కుడిగుంట గత కొన్ని ఏళ్లుగా మురికి గుంతగా మారిందని వివరించారు. దీంతో చుట్టుముట్టు ఇండ్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈగలు దోమలు వృద్ధి చెంది ఇళ్లల్లోకి రావడంతో ఇండ్ల ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో జిల్లా కలెక్టర్ కుంటాను పూడ్చివేసి సంతను ఏర్పాటు చేస్తానని తెలిపారని చెప్పారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కుడిగుంటను పూడ్చివేసి కూరగాయల సంతను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ-స్తులు బొక్కల మల్లేశం, కరుణాకర్ రెడ్డి, హనుమాద్రి ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లిలో ఉచిత సర్వీస్ క్యాంపు



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** ఎస్కార్ట్స్ కంపెనీ వారి సతీష్ కపీశ్వరా ట్రాక్టర్స్, పవర్ ట్రాక్టర్ షోరూమ్ చేర్యాల వారి ఆధ్వర్యంలో కొండపాక మండలంలోని ఖమ్మం పల్లి గ్రామంలో గురువారం రోజు ఉచిత సర్వీస్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో ఖమ్మం పల్లి తో పాటు కొండపాక మండలంలోని వివిధ గ్రామాల పవర్ ట్రాక్ ట్రాక్టర్ల యజమానులు సుమారు 50 మంది వరకు పాల్గొని తమ ట్రాక్టర్లకు ఆయిల్ సర్వీసింగ్ తో పాటు గేర్ ఆయిల్, గ్రీసింగ్, చిన్న చిన్న మైన రిపేర్లు చేయించుకున్నట్లు పవర్ ట్రాక్ షోరూం డీలర్స్ సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. ఈ క్యాంపులను చేర్యాల, కొమురవెల్లి మద్దూరు, కొండపాక, నంగునూరు మండలాల్లో కూడా నెలకోసారి నిర్వహించడం జరుగుతుందని, కావున పవర్ ట్రాక్ ట్రాక్టర్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చి ట్రాక్టర్లకు సర్వీసింగ్ చేస్తున్నందుకు ట్రాక్టర్ యజమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కార్ట్ కంపెనీ సర్వీస్ ఏ ఎస్ ఎం అరుణ్, స్పేర్స్ సర్వీస్ సూపర్వైజర్లు మహేష్, శ్రావణ్ లతో పాటు ట్రాక్టర్ల యజమానులు రైతులు పాల్గొన్నారు.



# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

– రాయపోల్ ఎస్సై రఘుపతి





**రాయపోల్ మార్చి 21 ప్రజా జ్యోతి.** పోషకాహారం తీసుకోవడం ద్వారా బాలింతలు, తల్లులు ఆరోగ్యంగా ఉంటారని రాయపోల్ ఎస్సై రఘుపతి గజ్వేల్ ఐసిడిఎస్ సిడిపిఓ సరిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంగాన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఎస్సై రఘుపతి వైద్యాధికారి బల్ల మహారాజ్ మాట్లాడుతూ చిరుధాన్య లతో తల్లులు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. మహిళల్లో రక్తహీనత నివారణకు బిరుధాన్యాలు దోహదపడతాయన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భవతులు, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆకుకూరలతో పాటు కూరగా యలు, గుడ్లు, చేపలు వంటివి ఆహారంగా తీసుకోవాలన్నారు. వాటితో పాటు చిరుధాన్యాలు రాగులు, పెసర్లు, బొబ్బర్లు, సజ్జలు, జొన్నలు, కందులు, శనగలు, పల్లీలు, నువ్వులు తీసుకో వాలని సూచించారు. బాలామృతం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పిహెచిసీ వైద్యాధికారి బల్ల మహారాజు.అంగన్వాడి సూపర్ వైజర్ షబానా.ఏస్ఐ రఘుపతి.ఏంపీహెచ్ఓ శ్రీ నివాస్. హెల్త్ సూపర్వైజర్ వినోద.పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కిరణ్ పాండే.పంచాయతీ కార్యదర్శి శివకుమార్.కేజీవీబీ ఎస్ఓ సుగంధ లత.ఏఈవో ప్రశాంత్. వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు. గర్భవతులు. బాలింతలు. కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీకి ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** డీఎస్సీ కోసం ఉచిత కోచింగ్ శిక్షణ కోసం టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని సిహెచ్ కవిత , స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు గురువారం తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డైట్ లేదా బి.ఎడ్ పూర్తి చేసి టెట్ ఉత్తీర్ణత అయి, ఎస్సీ అభ్యర్థులై ఉండాలని తెలిపారు ఈ నెల 12 నుంచి 26 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. %ంర్బుఎఎఔతీఎశ్రీవ.ఔశీ.ఱఅ% లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రెండు నెలల పాటు ఉచితంగా రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందని తెలిపారు..

# అనాజీ పూర్ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి




**రాయపోల్ మార్చి 21 ప్రజా జ్యోతి.** మద్యానికి బానిసై కుటుంబ సభ్యులు మద్యం మానివేయాలని చెప్పడంతో విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసులహాప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అనాజీపూర్ గ్రామానికి చెందిన మంగలి ఆంజనేయులు (55) మంగలి వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. గత కొద్ది రోజులుగా ఆంజనేయులు మద్యానికి బానిసై తరచూ మద్యం సేవిస్తూ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవలు పడుతుండేవాడు. బుధవారం మధ్యాహ్నం వారి బంధువుల వివాహం పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఉందని కుటుంబ సభ్యులందరూ వెళ్దామని చెప్పితే ఆంజనేయులు వెళ్లలేదు. వివాహానికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఇంట్లో లేడు. అప్పుడప్పుడు మద్యం సేవించినప్పుడు ఇంటికి రాకుండా ఎక్కడో ఉండేవాడు. ఇప్పుడు కూడా అలాగే అనుకున్నాం. గురువారం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూసేసరికి వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.



# ప్రతి గ్రామపంచాయతీలో 150 మందికి 'ఉపాధి' ప్రణాళికలు

– 20వేల మంది కూలీలు పనిచేస్తున్నారు – వేసవిలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

– డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్



**మంథని (రామగిరి) మార్చి 21 (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో 150 మంది కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లాలో నడుస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. 266 గ్రామపంచాయతీలో ఉండగా, అన్ని గ్రామాలలో ఉపాధి పనులు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం 20 వేల మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఉపాధి వేతనం తక్కువగా వస్తుందని, ఇక్కడ పనితీరు మెరుగుపరచాలని, వేతనాలు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పని జరిగే ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని , ఎండ తీవ్రత తగలకుండా చిన్న దేరాలు ఏర్పాటు చేయాలనీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పీడీ వెంట ఏపీడీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిలా, లింగాల సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణ వైభోగం

- 'నమో నరసింహ' నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం
- భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ
- ఘనంగా మహాన్నదాన కార్యక్రమం
- ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ
- ఆలయ కమిటీ చైర్మన్ చిట్ల చంద్రమౌళి





**జమ్మికుంట, మార్చి21( ప్రజా జ్యోతి):** అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం కనులారా తిలకించేందుకు వేలాది భక్తులు తరలివచ్చారు... ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి ఎర్ర గుట్టల పైన కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం గురువారం ఉదయం ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా శోభిల్లుతు ఉండగా ఆలయ అర్చకులు తెల్లవర్జుల ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్తుల 'నమో నరసింహ' నామస్మరణతో స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.. స్వామివారి కళ్యాణోత్సవ వేళ భక్త జనమంతా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘట్టాన్ని కనులారా తిలకించారు. దివ్య ముహూర్త సమయమైన దేవతామూర్తుల శిరస్సు పై జీలకర్ర బెల్లం పెట్టారు. మంగళ సూత్ర ధారణను పండితులు రమణీయంగా సాగించారు. తలంబ్రాల ఘట్టాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీట్ల చంద్రమౌళి, వైస్ చైర్మన్ మూడేళ్ల రమేష్, క్యాషియర్ చుక్క వెంకటేశ్వర్లు, చిన్న కోమటిపల్లి,మాజీ సర్పంచ్ చెట్ల సరోజన– నాగన్న, ఉపసర్పంచ్ చుక్క రవి,ఆలయ ధర్మకర్తలు చిట్ల శ్రీనివాస్, మూడెడ్ల రమేష్, మూడేడ్ల శ్రీనివాస్, వెల్లి శేషు, బుర్ర రఘు, కొత్తపల్లి శంకర్, గూడెపు రమేష్, మారేపల్లి రాజయ్య, భక్తులు పాల్గొన్నారు..

# ధర్మపురి దేవస్థానానికి బయలుదేరిన పారిశుద్ధ్య సిబ్బంది



**మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 21 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ధర్మపురి దేవస్థానం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం మెట్ పల్లి మున్సిపల్ నుండి పదిమంది పారిశుద్ధ్య సిబ్బంది కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహించడానికి ధర్మపురి దేవాలయానికి బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముజీబ్, అశోక్, పారిశుద్ధ్య సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.